క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం, పీడీ

కంబదూరు: మండలంలోని నూతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి అండర్-17 విభాగం సాఫ్ట్ బాల్, బేస్ బాల్ పోటీల్లో రాధిక, సృజన, హేమచంద్ర, హరిత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాగా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో అమర్, అవినాష్, పూజ, ప్రవళి, స్రవంతి గోల్డ్‌మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యారు. ఎంపికైన వారిని ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్‌రెడ్డి, పీడీ ఓబులేసు, ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు.

అథ్లెటిక్స్ పోటీలకు..



ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

బ్రహ్మసముద్రం: జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో బ్రహ్మసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. 100 మీటర్ల పరుగు పందెం పోటీల్లో పదో తరగతి విద్యార్థిని శకుంతల మొదటి స్థానం, విద్యార్థిని శివలింగమ్మ 800 మీటర్ల పరుగు పందెంలో రెండో స్థానంలో నిలిచారు. వీరు త్వరలో పల్నాడు జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను హెచ్ఎం చంద్రమౌళి, పీఈటీ ఇబ్రహీం, ఉపాధ్యాయులు అభినందించారు.

వెయిట్ లిఫ్టింగ్ టోర్నీకి..



హేమంత్‌ను అభినందిస్తున్న హెచ్ఎం, పీడీ, ఉపాధ్యాయులు

కూడేరు: రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ టోర్నీకి కూడేరు హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న హేమంత్ ఎంపికయ్యాడు. అనంతపురంలోని అశోక్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించినన జిల్లా స్థాయి అండర్-17 వెయిట్ లిఫ్టింగ్ టోర్నీలో హేమంత్ ప్రతిభను కనబరిచాడు. అలాగే వాసు అనే విద్యార్థి కూడా ప్రతిభ కనబరిచి మెడల్ సాధించాడు. శనివారం హేమంత్, వాసును హెచ్ఎం శ్రీదేవి, పీడీ ఆర్.సి అక్కులప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఖోఖో పోటీలకు..



విద్యార్థి సౌమ్య

వజ్రకరూరు: మండలంలోని చాబాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి ఎస్.సౌమ్య రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై ంది. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినిని హెచ్ఎం నాగరాజు, పీడీ లక్ష్మీప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు. పీడీ మాట్లాడుతూ ఈనెల 12న అనంతపురం పట్టణంలో జరిగిన జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో సౌమ్య ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈ నెలాఖరులో చిత్తూరులో రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నట్లు పీడీ తెలిపారు.

17న సంత వేలం

కంబదూరు: కంబదూరు పంచాయతీకి సంబంధించిన అద్దె గదులు, వారపు సంతకు ఈనెల 17న వేలం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ పద్మావతమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైఎస్సార్ సర్కిల్‌లో ఉన్న నాలుగు అద్దె గదులు, పంచాయతీ కార్యాలయం దగ్గర ఉన్న 10 గదులకు,వారపు సంతలో సుంకం వసులకు సంబంధించి పంచాయతీ కార్యాలయంలో వేలం నిర్వహిస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొనాలని ఆమె కోరారు.

నిబంధనలు పాటించాలి



టపాసుల విక్రయదారుల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ హరిప్రసాద్

ఉరవకొండ: కలెక్టర్ ఉత్తర్వుల మేరకు టపాసుల విక్రయదారులు నిబంధనలు పాటించాలని తహసీల్దార్ హరిప్రసాద్ సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో టపాసుల విక్రయదారులతో తహసీల్దార్, పోలీసు, అగ్నిమాపక శాఖ అధికారులు సమావేశమయ్యారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఉరవకొండ పరిధిలో ఎనిమిది మందికి మాత్రమే టపాసుల విక్రయించేందుకు లైసెన్సులు జారీ చేశారన్నారు. టపాసులను జూనియర్ కళాశాల క్రీడా మైదానంలోనే విక్రయించాలని, బయట విక్రయిస్తే వారి లైసెన్స్ రద్దు చేస్తామన్నారు కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి వెంకటేసులు, ఏఎస్ఐ హనుమంతరెడ్డి, ఎన్నికల సీనియర్ సహాయకుల వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం



ఉరవకొండ: గృహ ప్రవేశం అనంతరం మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ



వజ్రకరూరు: లబ్ధిదారులకు ఇంటి స్వాధీన పత్రాలు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

- హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దే
- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి
- ఉరవకొండ, వజ్రకరూరులో గృహాల ప్రారంభం

ఉరవకొండ: కోట్ల రూపాయల విలువ చేసే స్థలాలను ఇళ్ల పట్టాల రూపంలో ఇచ్చి పేదల సొంతింటి కల నేరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం ఉరవకొండ పట్టణంలోని కౌలిమి లే అవుట్‌లో 110 నూతన గృహాలను ఆయన మండల ప్రత్యేక అధికారిణి, బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూకొఠారి, హౌసింగ్ డీఈ వరప్రసాద్, ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్పతో కలసి ప్రారంభించారు. అనంతరం ఎంపీడీఓ అమృతరాజ్ అధ్యక్షతన జరిగిన సభను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ చరిత్రలో పేదలకు ఏకకాలంలో 30 లక్షలకు పైగా ఇళ్లు మంజూరు చేసిన సీఎం ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని కొనియాడారు. జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కోసం ప్రభుత్వం రూ.లక్షల కోట్లు ఖర్చు పెడుతోందన్నారు.

వెల్లని పట్టాలిచ్చి మోసం చేసిన పయ్యావుల కేశవ్: ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఓట్ల కోసం గత ఎన్నికల్లో చెల్లని దొంగపట్టాలిచ్చి వాటిలో 14 సర్వే నెంబర్లు రాసి పేదలను మోసగించారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ పట్టాలన్నీ రద్దు చేయించి జగనన్న కాలనీల్లో పక్కా సర్వే నెంబర్లతో పేదలకు హద్దులు చూపించి లక్షలాది రూపాయల ఆస్తిని కల్పించామన్నారు. కార్యక్రమంలో పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జీఎంఎస్ మీరంబాషా, పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్డెషేక్షావలి, ఈఓ గౌసెసాహెబ్, జిలాన్, పచ్చిరవి, ఆసీఫ్, వన్నూర్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో ఇళ్లను మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు స్వాధీన పత్రాలు అందచేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో రాకముందు చేపట్టిన పాదయాత్రలో ప్రజలు కష్టాలను నేరుగా చూశారని,అందుకే అధికారంలోకి వచ్చిన వెంట నే ప్రతి పేదవాడికీసొంతింటి కలను నేరవేర్చాలన్న సంకల్పంతో నవరత్నాలు-పే దలందరికీ ఇళ్లు పథకాన్ని ప్రారంభించారన్నారు. జగన్ పాలనలో ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. అన్నివర్గాల ప్రజలకూ న్యాయం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ రమావత్ దేవి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ సుశీలమ్మ, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, ఎంపీటీసీ ఫిరోజ్‌ఖాను, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆర్.బాబు, సర్పంచులు మోనాలిసా, మల్లెల జగదీష్, సురేంద్ర, శివాజీనాయక్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ప్యాపిలి కిష్టప్ప, హౌసింగ్ డీఈ హనుమప్ప, స్పెషల్ ఆఫీసర్ ఆదేశేషా నాయుడు, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ విజయలలిత, హౌసింగ్ ఏఈ చెన్నారెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీల్లో రూ.40 వేల రికవరీ



మాట్లాడుతున్న అధికారులు

డి హీరేహాళ్(రాయదుర్గం): ఉపాధి పథకం ద్వారా 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు రూ.6.40 కోట్లతో చేపట్టిన 410 పనులపై సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. వాటిలో గుర్తించిన లోపాలను శుక్రవారం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (ప్రొసీడింగ్ అధికారి) సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి కూలీలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఎస్ఆర్‌పీ వెంకటేశ్‌నాయక్ ఆధ్వర్యంలో తనిఖీ బృందం (డీఆర్‌పీలు) గ్రామ పంచాయతీల వారీగా చదివి వినిపించారు. ఇందులో రూ.40 వేల రికవరీ తేల్చినట్టు ప్రొసీడింగ్ అధికారి వివరించారు. కార్యక్రమంలో డీపీఆర్‌ఓ (క్వాలిటీ కంట్రోల్ అసిస్టెంట్) వరమేష్, ఎంపీడీఓ భాస్కర్‌బాబు, ఎస్ఆర్‌పీ వెంకటేశ్‌నాయక్, ఏపీఓ రామకృష్ణ, ఈసీ రవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్ స్వామి, సర్పంచ్ మల్లికార్జున, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

15న వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం

వజ్రకరూరు: మండల కేంద్రంలోని జనార్దన వేంకటేశ్వరస్వామి ఆలయం పక్కన ఉన్న మినీ కల్యాణమండపంలో ఈనెల 15న ఉదయం 9గంటలకు వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ముఖ్యఅతిథిగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి హాజరవుతారన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

వ్యవసాయ సలహా మండలి సమావేశం

విడపనకల్లు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశం భవనంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం వ్యవసాయాధికారి పెన్నయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. మండలానికి రెండు వేల క్వింటాళ్ల పప్పుశనగ కేటాయించాలని సలహా మండలిలో తీర్మానించారు. పశువులకు రోగాల రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ వివరించారు. ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షుడు దండిన శివానంద, పెద్ద కొట్టాలపల్లి సర్పంచు మోదుపల్లి రామాంజనేయులు, మాజీ సర్పంచు భీంరెడ్డి, రాజేఖర్, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ర్యాలీ

విడపనకల్లు: మండలంలోని పాల్తూరు గ్రామంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్యాధికారులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ అరుణకుమారి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కోదండరామిరెడ్డి, ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు తదితరులుపాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

రాయదుర్గం: కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం రావాణా చేస్తూ రాయదుర్గం, టీ వీరాపురానికి చెందిన రాజేష్, గోవిందప్ప శుక్రవారం విడివిడిగా పట్టుబడ్డారని సెబ్ సీఐ జయనాథ్‌రెడ్డి తెలిపారు. వారి నుంచి 136 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశామన్నారు.

గుండెపోటుతో ఏఎన్ఎం మృతి



వసుంధరక్క (ఫైల్)

శెట్టూరు: వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ సోమనాథ రెడ్డి రెండో భార్య వసుంధరక్క (50) గుండెపోటుతో మృతి చెందారు. వివరాలు ఇలా.. మడకశిర నియోజకవర్గంలోని హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఏఎన్ఎంగా విధులు నిర్వర్తిస్తున్నారు. గురువారం రాత్రి ఇంట్లో గుండెనొప్పి రావడంతో మడకశిర ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. శుక్రవారం స్వస్థలం శెట్టూరుకు మృతదేహం తరలింగా నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలివచ్చి మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మంత్రి పీఏ దాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, కంబదూరు బాబురెడ్డి, జెడ్పీటీసీలు మంజునాథ, బొమ్మయ్య, రామాంజనేయులు, మండల కన్వీనర్ శివన్న యాదవ్, జేసీఎస్ కన్వీనర్ తిమ్మరాజు, నాయకులు హరినాథ రెడ్డి, పోస్ట్ రామకృష్ణ, ముత్యాలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పప్పుశనగ పంపిణీ

విడపనకల్లు: మండలంలోని పాల్తూరులో గ్రామంలో సర్పంచు బీబ్లారాణి అధ్యక్షతన ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షుడు దండిన శివానంద, వ్యవసాయాధికారులు రైతులకు పప్పుశనగ విత్తనం పంపిణీ చేశారు. అర్హులైన రైతులందరికీ పప్పుశనగ విత్తనం పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. మండల వ్యవసాయాధికారి పెన్నయ్య, ఎంపీటీసీ వెంకటేశులు, పాటిల్ శివ, నాయకులు డిష్ వెంకటేశులు,షన్ముఖ గౌడు,నల్ల సుంకన్న, రాజశేఖర్, సచివాలయ,ఆర్‌బీకే సిబ్బంది తదితర రైతులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే ఉత్తమ భవిష్యత్



కళాశాలలో అభివృద్ధి పనుల శిలాఫలకాలను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపీ తలారి రంగయ్య

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి , ఎంపీ రంగయ్య
- కళాశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ

రాయదుర్గం రూరల్: కడుపు మండకుండా, కంట తడి పెట్టకుండా జీవితంలో స్థిరపడలేరు అనేది ఎంత సత్యమో.. ఆకలితో అలమటించి, కష్టాలు అనుభవించి ఎదిగిన వాడు జీవితాన్ని ప్రణాళికా బద్ధంగా మలచుకుని ఎదుగుతాడు. కష్టే ఫలి అనే సిద్ధాంతంతో పట్టుదలే జీవితానికి మార్గదర్శకంగా విద్యార్థులు ముందడుగు వేస్తే జీవితాశయం నెరవేరుతుందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని 74 ఉడేగోళం గ్రామ పరిధిలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంపీ తలారి రంగయ్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్‌పర్సన్ కాపు భారతి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, సర్పంచ్ దురుగమ్మతో కలసి శుక్రవారం ఆయన రూ.39 లక్షల స్వర్ణాంధ్ర నిధులతో నిర్మితమయ్యే బాలికల కమ్యూనిటీ వాష్‌రూమ్స్ , రూ.1.40 కోట్ల రూసా నిధులతో నిర్మించతలపెట్టిన ఆరు అదనపు గదుల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఘురామమూర్తి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంగ్లిష్ మాధ్యమంలో చదివిన విద్యార్థుల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన సామాన్య కుటుంబాల విద్యార్థులు ఎలాంటి కష్టాలు ఎదుర్కోవడానికైనా సిద్ధంగా ఉంటారన్నారు. కళాశాల సమస్యలను పరిష్కరించడం కోసం తాను ఎల్లప్పుడూ ముందుంటానని, విద్యార్థులు కూడా ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. రాష్ట్రంలో ఎవరు సుపరిపాలన అందిస్తున్నారో విజ్ఞత కలిగిన విద్యార్థులకు తెలుసన్నారు. అలాగే విద్యార్థి దశ నుండే సేవా భావం అలవరచుకోవాలన్నారు. విద్యార్థులు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆకాంక్షించారు. లైబ్రరీ నిర్మాణం కోసం ఎంపీతో పాటు తాను సహకారం అందిస్తామన్నారు. ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ జీవితంలో నిజాయితీకి విలువ ఉంటుందని, కష్టపడి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని కష్టపడి జీవితాశయాలను నెరవేర్చుకోవాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే, ఎంపీని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కళ్యాణదుర్గం తిప్పేస్వామి , జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్ ఫక్రుద్దీన్, మండల కో ఆప్షన్ సభ్యుడు దిలావర్ బాషా, కళాశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ బసవరాజు, కాంట్రాక్టర్లు ఆర్టీ కాంతారెడ్డి, సత్యనారాయణరెడ్డి, తిప్పేస్వామి, వైజాగ్ రిబ్కా, వైజాగ్ రవి, గుమ్మఘట్ట మండల మాజీ కన్వీనర్ బోయ మంజునాథ, కూల్ డ్రింక్ అప్పాజీ, ఉలుగప్ప, గోవిందప్ప, డీఈ రంగారెడ్డి, కేటీ అశ్వ, జయంతి విష్ణు, అధ్యాపకులు, విద్యార్థులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'గడప గడప' సమస్యలపై ప్రత్యేక దృష్టి

బెళుగుప్ప: గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన ప్రజా సమస్యలు, స్థానిక అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన ఎంపీడీఓ రామచంద్ర, తహసీల్దార్ ఓబులేసు నిర్వహించిన సమావేశానికి మాజీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కాలువపల్లి, గంగవరం, బెళుగుప్ప సచివాలయాల పరిధిలోని సమస్యలపై చర్చించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాలు పేలందరికీ ఇళ్లు, ఇంటి పట్టాల మంజూరు, రెవెన్యూ, వ్యవసాయం, వైకేపీ, విద్యుత్, మండల పరిషత్, ఎస్ఆర్‌ఈజీఎస్ తదితర శాఖలకు సంబంధించి ప్రజలిచ్చిన వినతులకు పరిష్కారం చేయాలన్నారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, మండల నాయకుడు త్రిలోక్‌రెడ్డి, ఏఓ పృథ్వీసాగర్, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, వైకేపీ ఏపీఎం అంజనేయులు, విద్యుత్‌శాఖ ఏఈ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన శివనామస్మరణ



అలంకరణలో జోడు లింగాలు



పూజలందుకున్న గజలక్ష్మీదేవి

కూడేరు: కూడేరులో ప్రసిద్ధిగాంచిన శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శివనామస్మరణ మార్మోగింది. మాస శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అర్చకులు జోడు లింగాలకు పాలాభిషేకం, రుద్రాభిషేకం చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్గించారు.

గజలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు

రాయదుర్గంటౌన్: మల్లాపురం ఇందిరమ్మ కాలనీలో గజలక్ష్మీదేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే పట్టణంలోని దుగ్గిలమ్మ ఆలయం , దండుమారెమ్మ ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

'జగనన్న సురక్ష'తో అందరికీ ఆరోగ్యం



ఉరవకొండలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ



బ్రహ్మసముద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



విడపనకల్లులో మాట్లాడుతున్న ఎంపీపీ పుష్పావతి

ఉరవకొండ/కూడేరు/బ్రహ్మసముద్రం/శెట్టూరు/కుందుర్పి/బెళుగుప్ప/విడపనకల్లు: సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఉరవకొండ పట్టణంలోని సచివాలయం-5 పరిధిలోని రేణుమాకుపల్లి రోడ్డులోని గ్రామాభ్యుదయ గిరిజన పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈఓఆర్‌డీ చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈఆరోగ్య శిబిరాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే విశ్వ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మండల ప్రత్యేక అధికారిణి కుష్బుకొఠారి, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఎంటీసీ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్లు వెంకటేష్, గోవిందు, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, వార్డు సభ్యులు వశికేరిమల్లికార్జున, నీలూరిరత్న, ఎంపీటీసీ మంజుల, జోగి భీమా, జోగి హనమంతు, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, పార్టీ మండల సమన్వయకర్త ఓబన్న, ఈఓ గౌసెసాహెబ్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా, పీఏసీఎస్ ఛైర్మన్ షేక్షావలి, జిలాన్,ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు. కూడేరు మండలంలోని జల్లిపల్లిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ ఉమామహేశ్వరి, ఎంపీపీ నారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీదేవి, ఎంపీడీఓ ఎంకే బాషా, వైద్యులు సరిత, లక్ష్మీనారాయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, నేతలు రామ్మోహన్, దేవేంద్ర,సిద్దారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మసముద్రం మండలంలోని పిల్లలపల్లిలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బసవరాజు, వీరశైవలింగాయత్ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్‌రెడ్డి, ఎంపీడీఓ దాసానాయక్, డాక్టర్ అబ్బాస్ , ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీసీంబీ , వైస్ ఎంపీపీ వెంకటేష్‌నాయక్, సర్పంచ్ గోవిందప్ప, నాయకులు హనుమంతరెడ్డి, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శెట్టూరు మండలంలోని లక్ష్మంపల్లిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీదేవి, పార్టీ మండల కన్వీనర్ శివన్న యాదవ్, జేసీఎస్ కన్వీనర్ తిమ్మరాజు, డాక్టర్ వేణుశ్రీతేయ, తరుణ సాయి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామరావు, నాయకులు ముత్యాలు, వన్నూరుస్వామి, హిమాంవలీ, వెంకటరమణ, అంజి పాల్గొన్నారు. అలాగే కుందుర్పి మండలంలోని నిజవళ్లిలో నిర్వహించిన వైద్య శిబిరంలో తహసీల్దార్ విజయకుమారి , ఎంపీడీఓ వెంకటనాయుడు, డాక్టర్లు అనూషా,నారాయణస్వామి,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, సర్పంచ్ ప్రభాకర్,ఎంపీటీసీ ఆంజినరెడ్డి, నాయకులు బాబు, గోపాల్, నాగరాజు పాల్గొన్నారు. బెళుగుప్ప మండలంలోని గుండ్లపల్లిలో నిర్వహించిన వైద్య శిబిరంలో సర్పంచ్ పురుషోత్తం, వైస్ ఎంపీపీ రేఖమ్మ, వైద్యాధికారులు కార్తీక్‌రెడ్డి, లోకేష్, రుషికేష్, ప్రియాంక, తహసీల్దార్ ఓబులేసు, ఎంఈఓ హరికృష్ణ, సహకార సంఘ అధ్యక్షులు శివలింగప్ప, పార్టీ మండల జనరల్ సెక్రటరీ వెంకటరెడ్డి, మండల కన్వీనర్ మచ్చన్న, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సర్పంచ్‌లు రమేష్, రామిరెడ్డి, పాతన్న పాల్గొన్నారు. అలాగే విడపనకల్లు మండలంలోని పాల్తూరు సచివాలయం-1 పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి , ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీటీసీ పాటిల్ శివ, దాసరి వెంకటేశులు, వైద్యాధికారులు అరుణకుమారి, రాజేంద్ర, నాయకులు రాజశేఖర్, నల్ల సుంకన్న, డిష్ వెంకటేశులు, ఈఓఆర్డీ సత్యబాబు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బెళుగుప్ప మండలం గుండ్లపల్లిలో..



కూడేరు మండలం జల్లిపల్లిలో..

'సీఎం జగన్ రైతు పక్షపాతి'

కూడేరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అని డీసీఎంఎస్ మాజీ అధ్యక్షుడు జయ చంద్రనాయుడు అన్నారు. శుక్రవారం ఆయన కూడేరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని చోళసముద్రం-కొర్రకోడు గ్రామాల మధ్య సుమారు రూ.88 కోట్లతో 132-33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు కావడం రైతులకు వరమన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే చోళసముద్రం, కొర్రకోడు, జయపురం, కడదరకుంట, ముద్దలాపురంతో పాటు మరికొన్ని గ్రామాలకు లో-ఓల్టేజీ సమస్య తీరుతుందన్నారు. ఇక్కడి రైతుల ఇబ్బందులను ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించి సబ్‌స్టేషన్ మంజూరుకు కృషి చేసినందుకు రైతులు రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు శైలాద్రియాదవ్, శివరావు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

కుందుర్పి: మండల కేంద్రం నుంచి కళ్యాణదుర్గం మార్గంలో శుక్రవారం సాయంత్రం కూలీలతో వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా పడడంతో పలువురు గాయపడ్డారు. కళ్యాణదుర్గం పరిసర ప్రాంతాల్లో పనులు ముగించుకుని కుందుర్పి మండలం మహంతపురం గ్రామానికి కూలీలు చేరుకొంటున్న తరుణంలో ఈ ప్రమాదం జరిగింది. ఘటనలో కరియమ్మ, ఈరన్న తదితరులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.